
# ఎండమావులు

భూపాల్

బడిపంతులు వరదరావుకి గుండెనొప్పి. రెండువాల్వ్స్ పూర్తిగాచెడిపోయాయనీ, ఆపరేషన్ చేసి అక్కడ కృత్రిమ నాళాలు అమర్చితేనేగాని ఆరోగ్యం బాగుపడి నాల్గు కాలాలపాటు బతకగలడనీ డాక్టర్స్ చెప్పారు. నల్గురు ఆడపిల్లల తండ్రి వరదారావు పసిపిల్ల వాడిలా కంటికీ మంటికీ ఏడ్చాడు. ఎవరికీ తన దుఃఖం కనిపించనీ కుండా. ఎంత కాదన్నా రెండు లక్షల రూపాయలు లేనిదే ఆపరేషన్‌కి ఉపక్రమించ మనీ డాక్టర్లు ఖచ్చితంగా చెప్పేశారు. తన దగ్గర ముప్ఫై వేల కన్నా ఎక్కువ లేవు. మిగతా డబ్బు ఎలా సంపా దించాలి. ఎవర్నడగాలి? ఏమైతేనేం మరో ముప్ఫైవేల వరకు తను పనిచేస్తున్న టీచర్స్ యూనియన్ మిత్రులు ఇస్తారని చెప్పారు. ఐనా ఫలితంలేదు. పోనీ ఆస్తిపాస్తులే మన్నా ఉన్నాయా అంటేఅవీలేవు. ఉద్యోగం కాక మరే ఆదాయం లేదు.



ఒక మిత్రుడెవరో వెళ్ళి కాళ్లావేళ్లా పడమ ని చెబితే వెళ్లి స్థానిక ఎంఎల్ఏ కాళ్ల మీ దపడి విషయమంతా చెప్పుకొని ఏడ్చా డు. తను ఈ విషయమై ఏమీ చే యలేను. కానీ, ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ఆయన సహాయ నిధి నుంచి డబ్బు ఏమన్నా ఇప్పించే ప్రయత్నం చేస్తానన్నాడు. "ఇస్తే కేవలం ఆపరేషన్‌కి అయ్యే ఖర్చు సుమారు నలభై, యాభై వేలు మాత్రం ఇవ్వవచ్చుననీ, మిగతా డబ్బుకోసం వేరే ప్రయత్నాలు కొనసాగించుకోవాలనీ" గట్టి గా చెప్పాడు. అందుకుగాను హైదరాబాద్‌లో ఆరురోజుల తర్వాత సాయంత్రం ఆరు గంట లకు ఫలానా క్వార్టర్‌లో కలవమనీ చెప్పాడు.

వరదారావు ఎంతో సంతోషించాడు. సుమారు ఎనిమిది వందల కిలో మీటర్ల రైలు ప్రయాణం చేసి అనుకున్న టైంకి ఒక పూట ముందే హైదరాబాద్ చేరాడు. తాను బయలుదేరే ముందు అప్పలరాజు అనే మిత్రుడు తనకు హైదరాబాద్‌లో ఓ మిత్రుడున్నాడనీ, మంచి పేరున్నవాడనీ, ఉదారస్వభావుడూ, ప్రజలమనిషి, రచయి తనీ అతన్ని కలుసుకొని మాట్లాడి ఆర్థిక సహాయం అర్థించవలసిందనీ చెప్పి ఓ ఉత్త రం ఇచ్చాడు. ఎలాగూ ఓ పూట ముందే హైదరాబాద్ నగరం చేరిన వరదారావు, అప్పలరాజు చెప్పిన మిత్రున్ని కలిసేందుకు వెళ్లి కలిసి మాట్లాడి సాయంత్రం ఆరు గంటలకి ఎం.ఎల్.ఏ దగ్గరికి హాజరయ్యాడు. ఎం.ఎల్.ఏ. రాత్రి ఎనిమిది గంట లకుగానీ, ఇతనికి దర్శనమివ్వలేదు. దర్శనమిచ్చిన తాను ఎప్పుడొచ్చావనీ ఎక్కడు న్నావనీ అడుగ్గా...తానో చిన్న లాడ్జిలో ఉన్నట్టూ, రాగానే ఫలానా రచయిత గార్ని కలసి వచ్చినట్టూ చెప్పాడు వరదారావు. ఆ రచయిత పేరు విన్న ఎం.ఎల్.ఏ. "అ తనా అతన్ని నీకెవరు పరిచయం చేశారు? ఎందుకు వెళ్ళావు? ఎలా వెళ్ళావు? ఎప్పుడు వెళ్ళావు? ఏమన్నారు?" అన్నీ అడిగి మళ్లీమళ్లీ అడిగాడు. ఇన్ని ప్రశ్నలు ఎందుకడుగుతున్నాడో వరదారావుకి అర్థంకాక సతమతమయ్యాడు. తొమ్మిదిన్నరకి ఇక భోజనానికిలేస్తూ..." చూడు వరదారావ్ ముఖ్యమంత్రిగారు ఎల్లుండికిగానీ మనకు అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. మనం ఎల్లుండి ఉదయం కలుద్దామన్నాడు. వరదారావు సరేనని లాడ్జికొచ్చాడు.

ఎల్లుండి వచ్చింది. ఉదయం ఏడు గంటలయ్యింది. వెళ్ళాడు ఎం.ఎల్.ఏ. చాలా బిజీగా వున్నాడు. "నేను అర్జెంట్ పనిమీద ఢిల్లీ వెళుతున్నాను. వచ్చే వరకు పది రోజులౌతుంది. మరి నీవు ఉంటావా? అని అడిగాడు ఎం.ఎల్.ఏ.

"పది రోజులు కష్టం సార్!" అని ఆలోచించి "మీరు తప్పని సరి అంటే ఉంటాను మరి" అన్నాడు.

మరేం మాట్లాడకుండా ఎం.ఎల్.ఏ...తన ప్రత్యేక గదిలోకి వెళ్లిపోయాడు.

వరదారావు దగ్గర డబ్బులు అయిపోయాయి. ఈ మహా పట్నంలో తనను ఆదుకునే నాథుడులేడు. బంధువులు, స్నేహితులూ లేరు. తన పరిస్థితి గూర్చి ఇంటికీ, మిత్రు లకీ ఉత్తరాలు రాసినా మళ్ళీ జవాబులు కానీ, డబ్బు లుకానీ వచ్చే వరకు పదిరోజులౌతుంది. ఐనా ఇక చేసేదిలేక డబ్బు పంపిం చమని ఉత్తరాలు రాసి లాడ్జిలో ఉండలేక అప్పలరాజు చెప్పిన మిత్రుడు,రచ యిత దగ్గరకొచ్చాడు.అతను వరదారావు బాధ,సమ స్యంతా విని తన ఇంట్లోనే ఉంచుకున్నాడు పది రోజులు.

పదకొండోనాడు ఎం.ఎల్.ఏ తిరిగి వచ్చా డు. వరదారావుని "ఇంకావెళ్లలేదా?" అని అడుగుతూ "మరి చాను నేనే వుండమన్నాను కదూ" అని ఎక్కడు న్నావ్? ఏం చేశావ్? ఎవరెవర్ని కలిశావ్? ఎక్క డెక్కడ తిరిగావ్? మీ రచయిత మిత్రుడు బాగున్నా డా? ఏమిచర్చించారు? అంటూఎన్నో అడిగాడు.

తాను ఆ మహానగరంలో మరో చోటుకు వెళ్ళలేక మరో మార్గం లేక దేవుడులాంటి ఆ రచయిత ఇంట్లో ఉన్నానని చెప్పాడు. ఎటూ వెళ్లలేదనీ, ఏమీ చర్చించలేదనీ అన్నాడు వరదారావు.

"ఓహో వానిదగ్గరే వున్నావన్నమాట" అని ఓ అర గంట ఇతనితో ఏమీ మాట్లా డక మరొకరితో మాట్లాడుతూ కూర్చుండి, "చూడు వరదారావు, నేను ముఖ్యమం త్రిగారితో ఢిల్లీలో నిన్ను గూర్చి చాలాసేపు మాట్లాడాను. ప్రస్తుతం ఫండ్ బ్యాలెన్స్ నిల్ అని చెప్పారు. మళ్ళీ మూడు నెలల తర్వాత జ్ఞాప కం చేయమన్నారు." అని సెలవిచ్చాడు. అతని మనస్తత్వమంతా అర్థమైంది వరదారావుకి. ఇక అక్కడ కూర్చో లేక బయటకొచ్చి...కాళ్ళీడ్చుకుంటూ రచయిత ఇంటి కొచ్చి బుక్కెడు అన్నంతిని.వచ్చి న ఎం.ఓ. తీసుకుని రైలు ఎక్కాడు. చివరగా "సార్! నేను బతకాలి. మీరు మీ మంచితనం నన్ను తప్పక బతి కిస్తుంది. హైదరాబాద్ వచ్చి మీ నుంచి కొత్తకోణం లో ప్రపంచాన్ని నేర్చుకున్నాను. నేను చచ్చేవరకు మీ స్నేహం వుంటే నా కంతేచా లు. జీవితంలో మీ మేలు మరవలేను సార్" అన్నాడు. రైలు కదిలింది.

## కాలసర్పయోగం

వరాహమిహిరుడు తన గ్రంథం 'జాతకగాధ సంయోగ'లో సర్పయోగం గురించి విశ్లేషించారు. కళ్యాణవర్మ తనఅమూల్య రచన 'సారావళి'లో సర్పయోగం గురించి వ్యాఖ్యానించారు. శాంతిరత్నం 'కాలసర్పయోగం' నమ్మడమేకాక కాలసర్పశాంతి జాతకునికి జనన శాంతి అనికూడా చెప్పారు. ఎన్నో నాడీగ్రంథాలు కూడా కాలసర్పయోగం గురించి వ్యాఖ్యానించారు. స్వర్గీయ మణిక్‌చంద్‌జైన్ కూడా తన రాహుకేతువు సంబంధిత పుస్తకంలో 'కాలసర్పయోగం' గురించి చెప్పారు. ఆయన మతానుసారం సూర్యగ్రహణ, చంద్రగ్రహణ సమయంలో ఏ స్థితి ఉంటుందో అదే స్థితి కాలసర్పయోగం కారణంగా జాతకుని జన్మాంగంపై ప్రభావం చూపుతుంది. 'కాలసర్పయోగం' సర్వసాధారణంగా మంచిదికాదని అందరి నమ్మకం. ఈ జాతకులు పరులకోసమే జీవిస్తారు. ఎటువంటి సుఖాలను, భోగాలను అనుభవించలేరు. స్వాంత, సుఖాయ వరులకొరకే మన జీవనం అని అనుకునేవారికి 'కాలసర్పయోగం' దుఃఖదాయకం కాదు. కాని అతికష్టం మీద మనకు లభించే ఈ మానవజన్మ పరులకోసమే జీవించడంలో సార్థకత లభిస్తుందని ఎవరు భావిస్తారు? అలా భావిస్తే ఈరోజు కోట్ల రూపాయల కరువు ఉండేది కాదు. రాహుకేతువుల గురించి పురాతన కథలను అధ్యయనం చేయాలి. పాశ్చాత్య జ్యోతిష్యులు కూడా రాహుకేతువులను 'కార్మికమని నమ్మారు. జీవితంలో కలిగే పరిణామాలను కూడా నమ్మారు. కార్మిక జ్యోతిష్యంలో 'రాహుకాలం', కేతువు 'సర్పం' వీటి ద్వారా మనం పూర్వజన్మ కర్మలను అనుభవిస్తాం. రాహువు సర్పం ప్రభావంలో చెప్పబడింది. రాహువు ప్రభావం ఉన్న జాతకులు సర్పానికి భయపడతారు. వారికి కలలో సర్పంకనిపించింది. జ్యోతిష్యశాస్త్రం ఆధ్యాత్మికశాస్త్రంలో సర్పం కేతువుకు ప్రతీకగాచెప్పారు. తద్వారా హిందు జ్యోతిష్య శాస్త్రంలో వర్ణించిన కాలసర్పయోగాన్ని అర్థం చేసుకోవచ్చు. "కామరత్న" 14వ అధ్యాయం 41వ శ్లోకంలో 'రాహువు'ను కాలం అన్నారు. 50వ శ్లోకంలో 'కాలం' అనగా 'మృత్యువు' అని చెప్పారు. మానసాగరి 4వ అధ్యాయం 10వశ్లోకంలో శని, సూర్య, రాహు, జన్మాగం లగ్నంలో సప్తమస్థానంలో ఉన్న 'సర్పదంశం' అని తెలిపారు. మన ప్రాచీన ధార్మిక గ్రంథంలో రాహువు అధిదేవత 'కాలం' ప్రత్యధి దేవత సర్పం అవుతుందని అన్నారు. ఏగ్రహపూజకైనా ఆగ్రహ అధిదేవత, ప్రత్యధిదేవతల పూజ చేయాలి. అందువల్ల 'రాహుశాంతి'కి 'కాలసర్పశాంతి' అనివార్యం. కాల సర్పశాంతి జన్మశాంతి దీనిని కాదనలేం. వాస్తవానికి రాహుకేతువులు ఛాయాగ్రహాలు. రాహువు జన్మనక్షత్రం భరణి.కేతువు జన్మనక్షత్రం ఆశ్లేష. రాహువు జన్మనక్షత్రం దేవత 'కాలం', కేతువు జన్మనక్షత్రం ఆశ్లేష దేవత 'సర్పం' రాహుకేతువుల వల్ల లభించే ఫలితాలను నాటి నక్షత్ర దేవతల పేర్లతో జోడించి 'కాలసర్పయోగం' అని అన్నా అందులో ఆ పత్రి జనకం లేదా అశాస్త్రీయం ఏముంది.

- డా॥ ఆమంచి బాలసుధాకరశాస్త్రి